కార్యకర్తకు మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ పరామర్శ

రాములును పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

తుంగతుర్తి, ఫిబ్రవరి 14: మండలంలోని వెలుగుపల్లి గ్రామ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు మల్లెపాక రాములు ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాల పాలై జిల్లా కేంద్రంలోని జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శుక్రవారం తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ఆసుపత్రిలో రాములును పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రూ.20 వేలు ఆర్థిక సాయంగా అందించి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పలు మండలాల బీఆర్‌ఎస్ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, మున్నా మల్లయ్య, ఉప్పలయ్య, మాజీ వైస్ ఎంపీపీ శ్రీశైలం, నాయకులు గుండగాని రాములుగౌడ్, గుడిపాటి వీరయ్య, యాకుబ్, గోపగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కృష్ణయ్యకు మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ నివాళి

కృష్ణయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్

మోతె, ఫిబ్రవరి 1: మండలంలోని సర్వారం మాజీ సర్పంచ్ మేకల గురుకృష్ణ తండ్రి కృష్ణయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ శుక్రవారం వారి నివాసానికి వెళ్లి కృష్ణయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా నాయకుడు ఏలూరి వెంకటేశ్వర రావు సతీమణి పార్వతి ఐదో వర్ధంతిలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శీలం సైదులు, నాయకులు మిక్కిలినేని సతీశ్, మేకల శ్రీనివాస్‌యాదవ్, కుదురుపాక రమేశ్, వీరబోయిన యలమంచి, మేకల మధు, హవతు వెంకన్న పాల్గొన్నారు.

నీళ్లు లేక ఎండిపోతున్న పంటలు

- ఆందోళనలో రైతన్నలు

బీక్యా తండాలోఎండిపోయిన పొలాన్ని చూపిస్తున్న రైతు రవి

మోతె, ఫిబ్రవరి 14: అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి, ఆరుగాలం శ్రమించి పంటలు సాగు చేస్తున్న రైతులకు కన్నీరే మిగులుతున్నది. పొట్టదశకు వచ్చిన పొలాలకు సరిపడా నీరు లేక ఎండిపోతుండడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మోతె మండలంలోని గ్రామాలకు ఎస్సారెస్పీ కాల్వ నీరు అందడం లేదని గత కొద్దిరోజులుగా రైతులు నిరసనలు వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. ఎస్సారెస్పీ కాల్వ ఆధారంగా పంటలు సాగు చేశామని, కాల్వలో నీరు రాకపోవడంతో కళ్ల ముందు వరి పంట ఎండిపోయి పశువులకు మేతగా మారుతున్నదని పలువురు రైతులు వాపోతున్నారు.

నాలుగెకరాల్లో పంట ఎండిపోయింది..

-బాణోతు రవి, బీక్యాతండా

మాకున్న ఎకరం పొలంతో పాటు మరో మూడెకరాలు కౌలుకు తీసుకొని వరి సాగు చేశాను. గతంలో మాదిరిగానే ఎస్సారెస్పీ కాల్వ ద్వారా నీళ్లు వస్తాయన్న నమ్మకంతో సాగు చేశాను. అయితే, కాల్వ నీరు రాకపోవడంతో పొట్టదశకు వచ్చిన వరి పొలం పూర్తిగా ఎండిపోయింది. ఉన్న బోర్లు కూడా పూర్తిగా ఎండిపోయాయి. అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టాను. పంటలు ఎండిపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.

పెద్దగట్టు జాతరకు 60 ప్రత్యేక బస్సు సర్వీసులు

- ఆర్టీసీ నల్లగొండ ఆర్‌ఎం జాన్‌రెడ్డి

జాతరకు ప్రత్యేక బస్సు సర్వీసును ప్రారంభిస్తున్న డిపో మేనేజర్ సురేందర్

సూర్యాపేట అర్బన్, ఫిబ్రవరి 14: పెద్దగట్టు జాతరకు జిల్లా కేంద్రం నుంచి 60 ప్రత్యేక బస్సు సర్వీసులను నడపనున్నట్లు ఆర్టీసీ నల్లగొండ ఆర్‌ఎం జాన్‌రెడ్డి శుక్రవారం విలేకరులకు తెలిపారు. జాతర ప్రారంభం కానున్న 16వ తేదీ తెల్లవారుజాము నుంచి 20వ తేదీ వరకు బస్సులను నడుపుతామని వెల్లడించారు. పెద్దలకు టికెట్ ధర రూ.40, పిల్లలకు రూ.20గా నిర్ణయించినట్లు తెలిపారు. కాగా, బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు స్పష్టం చేశారు.

మొదటి సర్వీసు ప్రారంభం

లింగమంతుల జాతరకు ఆర్టీసీ ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక బస్సు సర్వీసుల్లో భాగంగా ఆనవాయితీ ప్రకారం శుక్రవారం డిపో నుంచి మొదటి బస్సును డిపో మేనేజర్ సురేందర్ డప్పువాయిద్యాల నడుమ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భక్తులు క్షేమంగా స్వామివారిని దర్శించుకొని తిరిగి వారి గమ్యస్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తూ పూజ చేసి సర్వీసును ప్రారంభించామని తెలిపారు. కార్యక్రమంలో డ్రైవర్లు, కండక్టర్లు పాల్గొన్నారు.

'పోస్టల్ శాఖ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని విరమించుకోవాలి'


పోస్టల్ సూపరింటెండెంట్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఉద్యోగులు

సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 14: పోస్టల్ శాఖ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్, ఫెడరేషన్ ఆఫ్ నేషనల్ పోస్టల్ ఆర్గనైజేషన్, నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయిస్, నేషనల్ యూనియన్ ఆఫ్ గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ జేఏసీల ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక పోస్టల్ సూపరింటెండెంట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తపాలశాఖను ప్రైవేటీకరణ చేయడం కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన 2023 పోస్టాఫీస్ యాక్ట్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. అనంతరం డివిజన్ సూపరింటెండెంట్ వి.వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు సుధాకర్, నాగరాజు, పరమేశ్, రవి, పుల్లయ్య, కరీం, కరుణాకర్, దివ్య, మమత, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

పూర్తిగా ఇంటి పేరు రావడం కోసం

దుర్గం జంగయ్య, S/o. నర్సింహ్మ, దుర్గం సాయికీర్తన, వయస్సు:11 సం||రాలు, అర్హత 6th వృత్తి: విద్యార్థిని, R/o.H.No.2-27 గ్రా||దేశ్‌ముఖి, మం|| భూధాన్ పోచంపల్లి, జిల్లా యాదాద్రి భువనగిరి, సాయి కీర్తన అనే నేను నా యొక్క బర్త్ సర్టిఫికెట్‌లో నా తల్లిదండ్రుల ఇంటి పేరు పూర్తిగా పడకుండా 'D' అనే అక్షరం పడిన నేపథ్యంలో పూర్తిగా ఇంటి పేరు రావడం కోసం దుర్గం జంగయ్య, దుర్గం పద్మ, దుర్గం సాయి కీర్తనగా మార్పు చేయనైనది అని గమనించగలరు.

GOLD FINANCE

★ మీ బంగారం మణప్పురం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916. స్పాట్ క్యాష్.
NT-337308

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
(గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777630 | చౌటుప్పల్ : 9182777638

డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నకిరేకల్ : ఎస్‌ఎల్‌బిసి గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థుల సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నకిరేకల్, ఫిబ్రవరి 14 : ఎస్ఎల్‌బీసీ గురుకుల పాఠశాలలో నెలకొన్న డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ బాలయ్యను కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. పట్టణంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో శుక్రవారం రాత్రి ఆమె ఆకస్మిక తనిఖీలు చేశారు. విద్య, భోజనం వివరాలను విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ సమస్య ఉందని ప్రిన్సిపాల్ శోభారాణి, విద్యార్థులు చెప్పగా వెంటనే కమిషనర్‌ను పిలిపించి నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. ఆమె వెంట ఆర్డీఓ వై.అశోక్‌రెడ్డి, గృహ నిర్మాణ పీడీ రాజ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ బాలయ్య, తాసీల్దార్ ఎస్‌కే జమీరొద్దీన్, డీటీ యశ్వంత్, ఆర్ఐ చిరంజీవి ఉన్నారు.

శాలిగౌరారం : మండల కేంద్రంలోని కేజీబీవీ, పీహెచ్‌సీని కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలి : కలెక్టర్

నల్లగొండ : గత నెల 26వ తేదీన ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్‌లో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు, మేస్త్రీలకు నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కొత్తగా నిర్మించిన ఇండ్లకు మాత్రమే ప్రభుత్వ నిబంధనల ప్రకారం చెల్లింపులు చేస్తామని, పాత ఇండ్లకు కొనసాగింపుగా నిర్మాణాలు చేపడితే నిధులు చెల్లించబడవన్నారు. సమావేశంలో హౌజింగ్ పీడీ రాజ్‌కుమార్, డీఆర్వో అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

అర్హుల జాబితా తయారు చేయాలి

ఇందిరమ్మ ఇండ్ల సర్వే ఆధారంగా అన్ని గ్రామాల్లో అర్హుల జాబితా సిద్ధం చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఎంపీడీఓలను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్‌లో నమూనా ఇందిరమ్మ గృహాల నిర్మాణం, గ్రామాల వారీగా లబ్ధిదారుల జాబితా తయారీపై ఎంపీడీఓలతో సమావేశం నిర్వహించారు. ఈ నెల 20వ తేదీలోపు అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితాను రూపొందించాలన్నారు. సమావేశంలో హౌజింగ్ పీడీ రాజ్‌కుమార్, జడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్‌రెడ్డి, డీపీఓ వెంకయ్య, డిప్యూటీ సీఈఓ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

భగీరథ నీటిని వృథా చేయొద్దు

- క్వాలిటీ కంట్రోల్ ఏఈ రిషిక

శివన్నగూడెంలో అవగాహన కల్పిస్తున్న ఏఈ రిషిక

మర్రిగూడ, ఫిబ్రవరి 14 : మిషన్ భగీరథ నీటిని వృథా చేయొద్దని, జాగ్రత్తగా వాడుకోవాలని క్వాలిటీ కంట్రోల్ ఏఈ రిషిక కోరారు. మండలంలోని శివన్నగూడెంలో మంచినీటి వినియోగంపై శుక్రవారం అవగాహన ఆమె కల్పించారు. గ్రామంలోని ఓవర్‌హెడ్, అండర్ గ్రౌండ్ వాటర్ సంపులను పరిశీలించి, ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్ర పర్చాలని ఆదేశించారు. వేసవి నేపథ్యంలో నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి పాల్గొన్నారు.

ఆశ కార్యకర్తలకు స్కిన్ టెస్ట్‌లు

ప్రభుత్వ ఏరియా దవాఖానలో ఆశ కార్యకర్తలకు పరీక్షలు చేస్తున్న వైద్యులు

నకిరేకల్, ఫిబ్రవరి 14 : వ్యాధుల బారిన పడకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఆశ కార్యకర్తలకు సీవై-టీబీ స్కిన్ టెస్ట్‌లు నిర్వహిస్తున్నట్లు ఓగోడు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ యోగస్వీరెడ్డి తెలిపారు. పట్టణంలోని ఏరియా దవాఖానలో శుక్రవారం ఈ టెస్టులు చేశారు. కార్యక్రమంలో ఓగోడు విస్తరణాధికారి విశ్వనాథుల నరసింహాచారి, సీనియర్ ట్రీట్మెంట్ సూపర్‌వైజర్(టీబీ) యాసారపు రామకృష్ణ పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయాలని ధర్నా

ధర్నా నిర్వహిస్తున్న అఖిలపక్ష నాయకులు

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 14 : స్థానిక పట్టణ కేంద్రంలో ప్రమాదాలను నివారించాలంటే తక్షణమే రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయాలని అఖిలపక్ష నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం బస్టాండ్ ఎదురుగా రహదారిపై రాస్తారోకో, ధర్నా చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పాలనలో రోడ్డు విస్తరణ పనులు జరిగాయని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి పనులు నిలిచిపోయాయన్నారు. కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు చిరుమర్తి యాదయ్య, బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి, చింతపల్లి బయ్యన్న, దుబ్బాక శ్రీధర్, మల్లెబోయిన సైదులు, విష్ణుమూర్తి, వెంకట్ పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి క్షేత్రాన్ని సీనియర్ సివిల్ జడ్జి సందర్శన

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 14 : మండలంలోని గోపలాయపల్లి వారిజాల వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా చిట్యాలకు చెందిన సీనియర్ సివిల్ జడ్జి రంగారెడ్డి, జిల్లా న్యాయ సేవాధికారి పున్న శ్రీదేవి దంపతులు శుక్రవారం స్వామివారిని దర్శించుకున్నారు. దేవాలయ అధికారి అంబటి నాగిరెడ్డి, గంజి వెంకటేశం ఉన్నారు.

'పొలం ధ్వంసం చేసిన వ్యక్తిని శిక్షించాలి'

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 14 : నాటు పెట్టిన వరిపైరును ధ్వంసం చేసిన వ్యక్తిని శిక్షించాలని బాధితుడు మేడి యాదయ్య ఆవేదన వ్యక్తం చేశాడు. బాధితుడు తెలిపిన వివరాలు.. మండలంలోని ఏపీ లింగోటం గ్రామ శివారులో సర్వే నంబర్ 355లో 1.6 ఎకరంలో వ్యవసాయ భూమి యాదయ్య పేరు మీద ఉంది. ఆ భూమిని చెర్వుగట్టు గ్రామ పరిధిలోని గుమ్మళ్లబావి గ్రామానికి చెందిన దోనాల నాగార్జునరెడ్డి తప్పుడు సంతకాలతో కాగితాలు సృష్టించి తనదని గతంలో పలుమార్లు వాదనకు దిగినట్లు యాదయ్య తెలిపాడు. శుక్రవారం ఏకంగా నాటు వేసిన భూమిని దున్నించి పంట నష్టం చేశాడని ఆవేదన వ్యక్తం చేశాడు. అధికారులు స్పందించి భూమి పంచనామా నిర్వహించి తనకు న్యాయం చేయాలని యాదయ్య కోరుతున్నాడు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

కేతేపల్లి, ఫిబ్రవరి 14 : మండల పరిధిలోని కాసనగోడు గ్రామానికి చెందిన దొండకొండ ఉపేందర్(33) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాసనగోడు జడ్పీహెచ్‌ఎస్‌లో 2007-08లో ఉపేందర్‌తో పదో తరగతి చదివిన మిత్రులు రూ.50వేలు సేకరించి శుక్రవారం కుటుంబ సభ్యులకు అందించారు.

హామీలు అమలు చేయాలని ప్రభుత్వానికి విద్యార్థుల పోస్టు కార్డులు

రామగిరి, ఫిబ్రవరి 14 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఎంజీయూలో వివిధ విభాగాల విద్యార్థులు పోస్టుకార్డులను రాసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపారు. నిరుద్యోగ భృతి రూ. 4వేలు, విద్యార్థినులకు స్కూటీలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ వంటివి తక్షణమే అమలు చేయాలని పోస్టు కార్డుల్లో రాసినట్లు వారు తెలిపారు.

ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని ఎస్పీకి ఫిర్యాదు

హాలియా, ఫిబ్రవరి 14 : ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి, కాంగ్రెస్ నేత జానారెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకుల నుంచి తనకు ప్రాణహాని ఉందని, కాంగ్రెస్ పార్టీ నాయకులకు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో వచ్చిన పోస్టును ఫార్వార్డ్ చేసినందుకు తనను నాగార్జున సాగర్ ఎస్ఐ నిర్బంధించి చిత్రహింసలకు గురి చేశాడని, వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ హాలియా పట్టణంలోని 11వ వార్డుకు చెందిన బీసీ ఉద్యమ కార్యకర్త కాసుల అజయ్ ఎస్పీ శరత్‌చంద్ర పవార్‌కు శుక్రవారం ఫిర్యాదు చేశాడు. అజయ్ ఫిర్యాదులో పేర్కొన్న వివరాలు.. ఈ నెల 2న వరంగల్‌లో జరిగిన బీసీ గర్జన సభలో జానారెడ్డిపై చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. వాటిని అజయ్ షేర్ చేయడంతో ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి అనుచరులు బెదిరించి డిలీట్ చేయించారు. మరుసటి రోజు అజయ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని, అసభ్య పదజాలంతో దూషించి తీవ్రంగా కొట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు.

వివాహిత ఆత్మహత్య

మునుగోడు, ఫిబ్రవరి,14: మండల పరిధిలోని ఊకొండి గ్రామంలో శుక్రవారం మహిళ ఆత్మహత్య చేసుకున్నది. గ్రామస్తులు, బంధువుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన నిమ్మల మానస(28) భర్త నగేశ్ తనను బాగా చూసుకోవడం లేదని, ఏదైనా అడిగితే కోప్పడుతున్నాడని కొద్ది రోజులుగా మనస్తాపానికి గురై భర్తతో మాట్లాడకుండా ఉంటుంది. ఈ నేపథ్యంలో శుక్రవారం భర్త ఇంట్లో లేని సమయం చూసి పురుగుల మందు తాగింది. భర్త ఇంటికి వచ్చేసరికి వాంతులు చేసుకుంటుండడంతో పురుగుల మందు తాగినట్లు గ్రహించి 108 వాహనంలో నల్లగొండ ప్రభుత్వ దవాఖానకు తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతి చెందింది. మృతురాలికి చిన్న కుమారుడు, కుమార్తె ఉన్నారు.

వేతన కార్యదర్శిని నియమించాలి : కొండేటి

నిడమనూరు, ఫిబ్రవరి 14 : మండలంలోని వెనిగండ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘానికి తక్షణమే వేతన కార్యదర్శిని నియమించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేశ్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత ఏడాదిన్నర నుంచి రెగ్యులర్ వేతన కార్యదర్శి లేని కారణంగా అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించారు. సంఘంలో అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. వారి వెంట కుంచం చంద్రశేఖర్ తదితరులున్నారు.

అన్నెపర్తి శేఖర్ అరెస్టు అప్రజాస్వామికం : నగేశ్

మర్రిగూడ, ఫిబ్రవరి 14 : చండూరు మాజీ జడ్పీటీసీ, బీఆర్‌ఎస్ నాయకుడు అన్నెపర్తి శేఖర్‌ను అక్రమంగా అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు ఊరిపక్క నగేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దళిత వర్గానికి చెందిన నాయకుడైనందునే కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పూరితంగా అర్ధరాత్రి అరెస్ట్ చేయించిందని ఆరోపించారు. ప్రభుత్వం అసమర్థ పనితీరును శేఖర్ ఎప్పటికప్పుడు ఎండగడుతున్నందునే ఇంటిపై దౌర్జన్యంగా అదుపులోకి తీసుకున్నారని మండి పడ్డారు. ప్రభుత్వం కక్షసాధింపు చర్యలను మానుకొని హామీల అమలుపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

రైతు ఆత్మహత్యపై విచారణ

మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 14 : మండల పరిధిలోని కొత్తపేట తండా గ్రామ పంచాయతీ పరిధి ఎర్రకాల్వ తండాలో రైతు నేనావత్ హర్యానాయక్ ఆత్మహత్య చేసుకోగా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పందించి రైతు ఆత్మహత్యపై విచారణకు ఆదేశించారు. దీంతో జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్‌కుమార్ ఆదేశాల మేరకు ఏఓ ధీరావత్ సైదానాయక్ శుక్రవారం ఎర్రకాల్వ తండాకు వెళ్లి హర్యా నాయక్ ఆత్మహత్యకు గల కారణాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏఓ తెలిపిన వివరాలు.. ఆత్మహత్య చేసుకున్న రైతు హర్యానాయక్‌కు 0.38 ఎకరాల భూమి ఉంది. తన చెల్లెళ్లకు ఇచ్చిన భూమి వారి అవసరాలకు విక్రయించనుండగా ఆ భూమిని తామే కొనుగోలు చేద్దామని హర్యానాయక్ భార్య ఒత్తిడి చేసింది. ఇప్పటికే తమకు అప్పు ఉందని, ఆ భూమిని ఎలా కొనుగోలు చేస్తామని హర్యానాయక్ భార్యను వారించాడు. ఇదే విషయమై భార్యాభర్తల మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన హర్యానాయక్ ఆత్మహత్యకు పాల్పడినట్లు విచారణలో తేలిందని ఏఓ తెలిపారు. మృతుడికి వానకాలం, యాసంగి రెండు విడుతల రైతు భరోసా అందిందని, రైతుబీమా సైతం ఉన్నట్లు ఏఓ సైదానాయక్ పేర్కొన్నారు.

ఈ నెల 16న సీఓఈ ఎంట్రన్స్ టెస్ట్

మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 14 : ఈ నెల 16న సీఓఈ (కాలేజ్‌ఆఫ్ ఎక్స్‌లెన్స్) ప్రవేశ పరీక్ష 2025-26ను మండల పరిధిలోని గిరిజన బాలుర గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జానూనాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షకు హాజరయ్యే వారు ఉదయం 9 గంటల వరకు పరీక్ష కేంద్రానికి రావాలని సూచించారు.

పెద్దగట్టు జాతరకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

నల్లగొండ సిటీ, ఫిబ్రవరి 14 : ఈనెల 16 నుంచి 20 వరకు సూర్యాపేట జిల్లాలోని దురాజ్‌పల్లి లింగమంతుల జాతరకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులను నడపనున్నట్లు ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జానిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు రానున్న నేపథ్యంలో వారి సౌకర్యం కోసం సూర్యాపేట ఆర్టీసీ డిపో నుంచి 60 ప్రత్యేక బస్సులను రద్దీకి అనుగుణంగా నడుపుతున్నట్లు పేర్కొన్నారు.

నల్లగొండలో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నల్లగొండ సిటీ, ఫిబ్రవరి 14 : విద్యుత్ లైన్ల మరమ్మతుల నేపథ్యంలో నల్లగొండ పట్టణంలో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు ఆ శాఖ ఏడీఈ వేణుగోపాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు ప్రకాశం బజార్, మిర్యాలగూడ రోడ్డు, మాన్యంచెల్క తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నామని, వినియోగదారులు సహకరించాలని పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదాలపై అవగాహన

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 14 : మండలంలోని ఏపీ లింగోటం గ్రామంలో పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణపై శుక్రవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ క్రాంతి కుమార్, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

పీఏసీఎస్‌ల గడువు మరో 6నెలలు పొడిగింపు

నల్లగొండ, ఫిబ్రవరి 14 : ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల డైరెక్టర్ల పదవీ కాలాన్ని రాష్ట్ర ప్రభుత్వం మరో 6 నెలలు పొడిగిస్తూ సూచనా ప్రాయంగా నిర్ణయించింది. శుక్రవారంతో వీరి పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో అంతకుముందే డీసీసీబీ డైరెక్టర్లు సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి పదవీ కాలం పొడగించాలని విన్నవించారు. ఇప్పట్లో స్థానిక సంస్థల ఎన్నికలే నిర్వహించలేని పరిస్థితుల్లో ఉన్న ప్రభుత్వం.. పీఏసీఎస్ డైరెక్టర్ల ఎన్నికలు కూడా నిర్వహించేలేమని భావించి ఆరు నెలలు పొడగించినట్లు తెలుస్తుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 108 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఉండగా వాటిల్లో నాలుగైదు సంఘాలు ఆర్థిక సంక్షోభంలో ఉన్నాయి. అవి మినహాయిస్తే మిగిలిన పాలక వర్గాల పదవీ కాలం పెరిగే అవకాశం ఉంది. ఇక రాష్ట్రంలో తొమ్మిది డీసీసీబీలకు 2020 ఫిబ్రవరి-14 అన్నింటినీ బీఆర్‌ఎస్ గెలుచుకోగా ఎన్నికల అనంతరం కరీంనగర్ డీసీసీబీ చైర్మన్ కొండూరు రవీందర్ రావుతో పాటు నల్లగొండ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి మినహాయిస్తే మిగిలిన ఏడుగురు చైర్మన్లు కాంగ్రెస్‌లో చేరారు. ఈ రెండు ప్రాంతాల్లోనూ అవిశ్వాసం పెట్టి తొలగించారు. చైర్మన్లు అందరూ కాంగ్రెస్‌లోనే ఉండటంతో సీఎం సైతం ఎలాంటి అభ్యంతరం చెప్పకుండా 6 నెలల పాటు పీఏసీఎస్ డైరెక్టర్లతో పాటు చైర్మన్లు, డీసీసీబీ చైర్మన్‌ను అదే స్థానంలో అధికారాలకు బదులుగా పర్సన్ ఇన్‌చార్జీలుగా నియమిస్తూ కో ఆపరేటివ్ రిజిస్ట్రార్ రఘునందన్‌రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

కార్పొరేట్ శక్తులకు లబ్ధి చేకూర్చేలా కేంద్ర బడ్జెట్

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

హుజూర్‌నగర్, ఫిబ్రవరి 14: కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు లబ్ధి చేకూర్చేలా ఉందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం స్వప్రయోజనాల కోసం ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొడుతున్నదని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ విషయంలో అఖిలపక్షాన్ని పిలిచి సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు నాగారపు పాండు, పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, హుస్సేన్, వట్టెపు సైదులు పాల్గొన్నారు.

నిర్ణీత లోడుతో బొగ్గు లారీలను నడుపాలని ఆందోళన

మఠంపల్లి, ఫిబ్రవరి 14: నిర్ణీత లోడుతో బొగ్గు లారీలను నడుపాలని డిమాండ్ చేస్తూ మండలంలోని పెదవీడు గ్రామ ప్రజలు శుక్రవారం గ్రామ ప్రధాన రహదారిపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల కేంద్రానికి రైల్వే వ్యాగన్ ద్వారా వచ్చిన బొగ్గును నాగార్జున సిమెంట్ పరిశ్రమకు లారీల్లో పరిమితికి మించి సరఫరా చేస్తుండడంతో బొగ్గు రోడ్డుపై పడి వాహనాలకు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. గతంలో కూడా సమస్యపై ఆందోళన వ్యక్తం చేశామని, పరిశ్రమ యాజమాన్యం లారీల్లో తక్కువ లోడుతో బొగ్గు సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కాగా, ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ సంఘటనా స్థలానికి చేరుకొని ఆందోళనకారులకు సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో శాంతించారు. ఆందోళనలో మాజీ ఎంపీటీసీ వెంకటరెడ్డి, లింగరాజు యాదవ్, నబీ, వీరబాబు, సాయి, సన్నీ, సూర్య, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి'

సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 14: ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పన్నాల గోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పలు విద్యాలయాలను సందర్శించి ఓట్లు అభ్యర్థించారు. అనంతరం సాయిత్రివేణి డిగ్రీ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఉపాధ్యాయుల పదోన్నతులకు కృషి చేస్తానని, ఉపాధ్యాయుల పెండింగ్ బిల్స్ క్లియర్ చేసేలా, ఖాళీగా ఉన్న డీఈఓ, డీఐఈఓ పోస్టులను భర్తీ చేసేందుకు ప్రయత్నిస్తానని తెలిపారు. సమావేశంలో నాగేశ్వర్‌రావు, ప్రభాకర్‌రెడ్డి, తన్నీరు ఉపేందర్, నర్సయ్య, శ్రీనివాస్, వెంకటరెడ్డి, సంతోశ్, రవళి, మల్సూర్, నరేశ్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోదాడ టౌన్: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కోదాడ పట్టణంలోని ఎమ్మెస్ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో పన్నాల గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు. సమావేశంలో సూరం ప్రభాకర్‌రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు స్వామి, పందిరి నాగిరెడ్డి, చిన్ని, గంగాధర్, నరేశ్, ఎస్ఎస్.రావు, ప్రసాద్, విజయ భాస్కర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'చలో హైదరాబాద్' పోస్టర్ ఆవిష్కరణ

నూతనకల్, ఫిబ్రవరి 14: కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఈ నెల 20న నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమ పోస్టర్‌ను శుక్రవారం మండలంలోని చిల్పకుంట్ల గ్రామంలో ఆ పార్టీ నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు గంట నాగయ్య, పెద్దింటి రంగారెడ్డి, సుంకిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, దేశోజు మధు, మండడి భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్టూ ఆధ్వర్యంలో..

ఆత్మకూర్.ఎస్: మండలంలోని పాత సూర్యాపేట గ్రామంలో చలో హైదరాబాద్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఇఫ్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, జిల్లా నాయకులు సామ నర్సిరెడ్డి, చామల లింగారెడ్డి, మెడబోయిన సైదులు, తాటికొండ మల్లారెడ్డి, కుంచం వెంకటయ్య, యాకోబు, శ్రీరాములు పాల్గొన్నారు.

ఏఐకేఎంఎస్ నాయకులు..

నాగారం: ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 20న నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు నాగారంలో కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. పోలెబోయిన కిరణ్, సంపెట కాశయ్య, యానాల సుధాకర్‌రెడ్డి, సామేలు, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

మేళ్లచెర్వు: స్వపరిపాలన దినోత్సవంలో ఉపాధ్యాయులతో విద్యార్థులు

తుంగతుర్తి ప్రాథమిక పాఠశాలలో..

మేళ్లచెర్వు, ఫిబ్రవరి 14: మండల పరిధిలోని రామాపురం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా విద్యార్థులు ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ చూపిన వారికి ఉపాధ్యాయులు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం రాములునాయక్, పాఠశాల హెచ్‌ఎం బాలయ్య, ఉపాధ్యాయులు వీరయ్య, ఆంజనేయులు, ఎల్లయ్య, షబానా పాల్గొన్నారు.

తుంగతుర్తి: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా జరిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రఘుపతి, ఉపాధ్యాయులు కళమ్మ, గురువయ్య, శ్రీరాములు, సూర్యప్రకాశ్, సుధాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆత్మకూర్.ఎస్: మండలంలోని తుమ్మలపెన్‌పహాడ్ ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు టి.రామయ్య, ఉపాధ్యాయులు నిమ్మల శ్రీనివాస్, జయప్రద, షర్మిల, సునీత, మమత తదితరులు పాల్గొన్నారు.


ఆత్మకూర్.ఎస్: తుమ్మలపెన్‌పహాడ్ ప్రాథమిక పాఠశాలలో..